## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:328 | సోమవారం జూన్ 30 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




## పనితీరు బాగా లేకుంటే
# గుడ్‌బై చెప్పేస్తా

అమరావతి: వైకాపా హయాంలో రాష్ట్రం ధ్వంసమైందని తెదేపాఅధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. ఐదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని విమర్శించారు. తెదేపా, జనసేన, భాజపా ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళ్తున్నాయన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు ఆయన దిశానిర్దేశం చేశారు. పనితీరు బాగా లేకుంటే గుడ్‌బై చెప్పేస్తానని తేల్చిచెప్పారు.

**ప్రజలకు అందుబాటులో ఉండాలి**

"రాష్ట్ర విభజన వేళ అనేక సమస్యలు వచ్చినా నిలదొక్కుకున్నాం. వైకాపా పాలనతో రాష్ట్రం ధ్వంసమైంది. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్తామని ప్రజలకు చెప్పాం. వారు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారు. ఐదేళ్లలో మనం ఏం చేయాలనేదానిపై ఇప్పటికే చర్చించాం. ఇచ్చిన మాట ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రజల ఆకాంక్షలను మనం నెరవేర్చాలి. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి.. అది మన బాధ్యత. వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. భవిష్యత్తులో ఏం చేస్తామో స్పష్టంగా చెప్పాలి. ఎన్నికల్లో దామాషా ప్రకారం అందరికీ న్యాయం చేశాం. సంక్షేమం అంటే ఏంటో చూపించిన పార్టీ మనది. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకుని పరిపాలన చేశాం. చేసిన పనిని ప్రజలకు చెప్పడం ముఖ్యం. 2014-19 మధ్య చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయాం. సుస్థిర పాలన ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది.

2లో

## తెదేపా విస్తృతస్థాయి సమావేశం ప్రారంభం



అమరావతి: తెదేపా ధినేత, సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఆ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ప్రారంభమైంది. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న ఈ సమావేశంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, పరిశీలకులు హాజరయ్యారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి సీఎం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా జులై రెండో తేదీ నుంచి నిర్వహించనున్న ఇంటింటి ప్రచారంపై నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

పార్టీ భవిష్యత్తు కార్యచరణపై ప్రధానంగా చర్చించనున్నారు. నియోజకవర్గంలో సంక్షేమ పథకాల అమలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కమిటీల ఏర్పాటు, సభ్యత్వ నమోదు, మూడు పార్టీల సమన్వయంపై చర్చించనున్నారు.

## నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి

నిజామాబాద్: నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. నిజామబాద్‌లో పసుపుబోర్డు జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో ఆయన ప్రసంగించారు. "పహల్గాంలో ఉగ్రదాడితో పాకిస్థాన్ మనల్ని భయపెట్టాలని చూసింది. ఆ తర్వాత భారత్ శక్తి ఏమిటో పాకిస్థాన్‌కు, ప్రపంచానికి తెలిసింది. ఉగ్రవాదాన్ని మాత్రమే కాదు.. దేశంలోని నక్సలిజం కూడా లేకుండా చేయాలన్నదే మోదీ లక్ష్యం.

2లో

## రైతును రారాజు చేయాలనేది నరేంద్రమోదీ నినాదం



2లో

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు బాధ్యత మాది కాదు



2లో

## ఫలించిన 60 ఏళ్ల పోరాటం.. ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణలు తొలగించిన హైడ్రా



హైదరాబాద్: మధురానగర్ మెట్రో రైల్వే స్టేషన్ సమీపంలోని ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణలను ఆదివారం హైడ్రా సిబ్బంది తొలగించారు. 1961 నుంచి ఉన్న ఆక్రమణలను తొలగించడంతో 1533 గజాల విస్తీర్ణంలోని పార్క్ అందుబాటులోకి వచ్చింది. సాయి సారధినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించి విచారణకు ఆదేశించారు. 1961లో 5 ఎకరాల విస్తీర్ణంలో సాయి సారధినగర్ పేరిట 35 ప్లాట్లతో లేఅవుట్ ఏర్పాటు చేశారు. 1,533 గజాల స్థలాన్ని పార్క్‌గా చూపించారు. లేఅవుట్ వేసిన నారాయణ ప్రసాద్ వారసులు పార్కు స్థలంలో షెడ్డు వేసి ఆక్రమించారు. అధికారులను మేనేజ్ చేసి ఇంటి నంబర్ కూడా తెచ్చుకున్నారు. ఈ లేఅవుట్‌లో 6 రోడ్లను అభివృద్ధి చేసి.. పార్క్‌ను మాత్రం ఖాళీ చేయించలేదని జీహెచ్ఎంసీకి పలుమార్లు కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. 2లో..

## విపక్ష నేతలు సొంత రాష్ట్రానికి నష్టం కలిగేలా చేస్తున్నారు:

హైదరాబాద్: ప్రజా సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్న ప్రభుత్వ ఉద్యోగలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్న ప్రభాకర్ విపక్ష నేతలపై మండిపడ్డారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష బాధ్యతలు వదిలి సొంత రాష్ట్రానికి నష్టం కలిగేలా చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రయోజనాల కోసం కలిసి రావాలని ప్రతిపక్ష పార్టీలకు పిలుపునిచ్చారు. భారాస పార్టీ గత పదేళ్లు నిరంకుశత్వంగా పరిపాలించి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాసిందన్నారు.

## కాంగ్రెస్‌ది అవినీతి సర్కార్ అంటారు.. విచారణకు ఆదేశించరేం?: కేటీఆర్



హైదరాబాద్: కేంద్ర హెూంమంత్రి అమిత్ షా నిజామాబాద్ పర్యటనపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ దిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు ఏటీఎంలా మారిందని నిజామాబాద్ గడ్డపై తేల్చి చెప్పిన మీరు.. 2లో..

## ఆషాఢం పూజలు

## చల్లంగా చూడమ్మా..!

### గ్రామదేవతలకు మొక్కులు సమర్పణ




ఆషాఢమాసం మొదలైంది. ఆడపిల్లల హడావిడి అంతా ఇంతాకాదు.. పల్లెల్లో గ్రామ దేవతలకు మొక్కులు సమర్పించుకుంటున్నారు. చల్లంగా చూడమమ్మ తల్లి అంటూ అమ్మవారిని బోనం సమర్పిస్తూ పూజలు చేస్తున్నారు.

పల్లెల్లో గోరింటాకు చిగురిస్తోంది.. పట్టణాల్లో మార్కెట్లో అమ్ముతున్నారు. ఆషాఢంలో గోరింటాకుకు బాగా గిరాకీ ఉంటుంది. కొత్తగా పెళ్లైన ఆడపిల్లలు ఎప్పుడెప్పుడు ఆషాఢం వస్తుందా.. పుట్టింటికి వెళ్లి.. అమ్మ.. నాన్న.. తమ్ముడు.. చెల్లిలతో సరదాగా గడుపుదామా అనుకుంటారు. అలాంటి ఆషాఢం ఈ నెల 26 వ తేదీ నుంచి మొదలైంది. ఇదంతా ఓ లెక్కయితే... హైదరాబాద్? లో బోనాల శోభ సంతరించుకుంది. ఆషాఢమాసం వచ్చేసింది.. అడపా దడపా... తొలకరి జల్లులతో.. పచ్చని కోకను సింగారించుకున్న ప్రకృతి ఆషాఢమాసానికి స్వాగతం పలికింది. 2లో..

# సంపాదకీయం

## మార్చే యత్నం.. మారిన సీఎం

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో మార్పు కనిపిస్తోంది. మంత్రులతో నిర్మొహమాటంగా వ్యవహరిస్తున్నట్టు చెబుతున్నారు. పార్టీ సమావేశాల్లో కూడా తన మనసులోని మాటను సూటిగా చెబుతున్నారు. ముఖ్యమంత్రిగా ఆయా శాఖల పనితీరుపై సమీక్షలు మొదలెట్టారు. అదే సమయంలో మంత్రులు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని, స్థానిక ఎన్నికల్లో పార్టీని గెలిపించాల్సిన బాధ్యత మంత్రులపైనే ఉంటుందని స్పష్టంచేస్తున్నారు.

..కొంత మంది మంత్రులు, నాయకులు పార్టీ అధిష్ఠానానికి ముఖ్యమంత్రిపై ఫిర్యాదులు చేయడం ఎక్కువైంది. పరిస్థితి ఎంత దూరం వెళ్లిందంటే, రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మార్చడం అవసరమని కాంగ్రెస్ అగ్రనాయకత్వం అభిప్రాయపడేలా చేశారు. ఆయన నాయకత్వంలో స్థానిక ఎన్నికలకు వెళ్లలేమని ఫిర్యాదు చేశారు. ఎన్నికల నాటితో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బలహీనపడిందని చెప్పుకొచ్చారు. దీంతో కాంగ్రెస్ అధిష్ఠానం కూడా అలవాటు ప్రకారం అసంతృప్తులనే ప్రోత్సహించింది.

...నాయకత్వంలో లోపాలు గుర్తిస్తే వాటిని సరిదిద్దుకోవడానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి గానీ ఏకంగా నాయకత్వాన్నే మార్చాలనుకోవడం ఆత్మహత్యాసదృశం అవుతుందని క్షేత్ర స్థాయి నుంచి కూడా పార్టీ అధిష్ఠానానికి అభిప్రాయాలు అందాయి. దీంతో రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మార్చాలన్న అభిప్రాయానికి పార్టీ అధిష్ఠానం స్వస్తి చెప్పింది.

కేసీఆర్ హయాంలో విచ్చలవిడిగా వేల సంఖ్యలో ప్రత్యర్థుల ఫోన్లను దొంగచాటుగా, అక్రమంగా విన్నప్పటికీ కేసీఆర్ ఓటమి నుంచి తప్పించుకోలేకపోయారు. ఇక నాకు సంబంధించినంత వరకు రెండేళ్ల కాల్ డేటా తెప్పించుకున్నారు. ఇది అమలులో ఉన్న చట్టాలు, నిబంధనలకు విరుద్ధం. మావోయిస్టులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన వారి జాబితాలో నా నంబర్ చేర్చారు. నా ఫోన్ మాత్రమే కాదు, మరికొందరు మీడియా యజమానుల ఫోన్లనూ ట్యాప్ చేశారు.

ఫోన్ ట్యాపింగ్‌లో బాధితులకు న్యాయం జరగాలన్నా, నిందితులకు శిక్ష పడాలన్నా సుప్రీం పర్యవేక్షణలో దర్యాప్తు చేయాలి. ఈ అరాచకానికి కర్త, కర్మ, క్రియ నాటి సీఎం కేసీఆర్ అన్నది అందరికీ తెలిసిందే. కేసీఆర్ అండ్ కో సేఫ్‌గా ఉంటారా? జైలుకు వెళతారా? అన్నది కాలమే చెప్పాలి!

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో మార్పు కనిపిస్తోంది. ఏడాదిన్నర క్రితం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఆయన ఇంత కాలంగా అనేక సందర్భాలలో టేకిట్ ఈజీ ధోరణి ప్రదర్శించారు. సహచర మంత్రులతో స్నేహపూర్వకంగా వ్యవహరించారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు. ఈ క్రమంలో పలువురు మంత్రులు, అధికారులు అదుపు తప్పారు. ఫలితంగా ముఖ్యమంత్రికి ప్రభుత్వంపై పట్టు రాలేదన్న విమర్శలు వినిపించాయి. దీంతో రేవంత్‌రెడ్డి ఇటీవలి కాలంలో మంత్రులు, శాసనసభ్యులతో కొంత నిర్మొహమాటంగా వ్యవహరించడం మొదలుపెట్టారు. పార్టీపై, ప్రభుత్వంపై పట్టు సాధించే ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ మార్పు అకస్మాత్తుగా వచ్చింది కాదు. ముఖ్యమంత్రిలో ఈ తెగింపు రావడానికి కారణం ఏమిటి? ముఖ్యమంత్రిగా తన స్థానం పదిలం చేసుకోవాలని ఎందుకు నిర్ణయించుకున్నారు? అన్న ప్రశ్నలు సహజంగానే తలెత్తుతాయి. ఆయనలో ఈ మార్పు రావడానికి సహచర మంత్రులతో పాటు సొంత పార్టీ నాయకులు, పార్టీ అధిష్ఠానం కూడా కారణమని స్పష్టమవుతోంది. ముఖ్యమంత్రిగా ఆయనకు తగినంత స్వేచ్ఛ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఇబ్బందులపాల్జేసింది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, పార్టీ అధిష్ఠానానికి మధ్య అంతరం ఏర్పడిందన్న వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ ఆయనకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్న ప్రచారం కూడా జరిగింది. రేవంత్‌రెడ్డి ఢిల్లీలో ఉన్న సమయంలోనే రాహుల్‌గాంధీ ఆయనను కలుసుకోకుండా పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌ను కలుసుకోవడం ఈ వార్తలకు బలం చేకూరింది. ఈ క్రమంలో పార్టీ అధిష్ఠానానికి మళ్లీ సన్నిహితం అవడానికి ఆయన తన వంతు ప్రయత్నం చేశారు. దీంతో కాంగ్రెస్ అధిష్ఠానం కొంత మెత్తబడింది. అయితే, అదే సమయంలో కొంత మంది మంత్రులు, నాయకులు పార్టీ అధిష్ఠానానికి ముఖ్యమంత్రిపై ఫిర్యాదులు చేయడం ఎక్కువైంది. పరిస్థితి ఎంత దూరం వెళ్లిందంటే, రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని మార్చడం అవసరమని కాంగ్రెస్ అగ్రనాయకత్వం అభిప్రాయపడేలా చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫైర్ బ్రాండ్ లీడర్‌లా వ్యవహరించిన రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రిగా ఆ స్థాయిలో వ్యవహరించకపోవడం వాస్తవం. ఇందుకు అనేక కారణాలున్నాయి.

వాటిలో ప్రధానమైనది కాంగ్రెస్ అధిష్ఠానమే. కాంగ్రెస్ సంస్కృతిని అవగాహన చేసుకోవడానికి ఆయనకు కొంత సమయం పట్టింది. ముఖ్యమంత్రిగా అనేక పరిమితుల మధ్య పనిచేయవలసి వచ్చింది. అయినా కాంగ్రెస్ అధిష్ఠానం మనసెరిగి వ్యవహరించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఆయన నాయకత్వ ప్రతిభపై నీలినీడలు కమ్ముకున్నాయి. ముఖ్యమంత్రిగా ఉండి కూడా కొంత మంది మంత్రుల శాఖల్లో జోక్యం చేసుకోలేని విధంగా పార్టీ అధిష్ఠానం ఆరంభంలోనే ఆంక్షలు విధించింది. రేవంత్‌రెడ్డి కూడా కొన్ని సందర్భాలలో తొందరపాటు ప్రదర్శించారు. అందరూ తనవాళ్లే అన్నట్టుగా తన మనసులోని అభిప్రాయాలను అందరి ముందూ బయటపెట్టేవారు. దీంతో పార్టీలోని రేవంత్‌రెడ్డి ప్రత్యర్థులు తమ వ్యూహాలకు పదునుపెట్టారు. రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని మార్చాల్సిన అవసరం ఉందని పార్టీ అధిష్ఠానానికి నూరిపోశారు. ఆయన నాయకత్వంలో స్థానిక ఎన్నికలకు వెళ్లలేమని ఫిర్యాదు చేశారు. ఎన్నికల నాటితో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బలహీనపడిందని చెప్పుకొచ్చారు. దీంతో కాంగ్రెస్ అధిష్ఠానం కూడా అలవాటు ప్రకారం అసంతృప్తులనే ప్రోత్సహించింది. ఒక దశలో రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని మార్చే విషయం కూడా పార్టీ అధిష్ఠానం పరిశీలించింది. ఈ అభిప్రాయానికి వచ్చిందే తడవుగా ఢిల్లీ పెద్దలు రంగంలోకి దిగి అత్యంత గోప్యంగా అభిప్రాయ సేకరణకు పూనుకున్నారు.ఎంపిక చేసిన కొంత మందికి, ముఖ్యంగా ఎన్నికలకు ముందు, ఆ తర్వాత ఇతర పార్టీల నుంచి వచ్చి కాంగ్రెస్‌లో చేరిన వారికి ఫోన్లు చేసి ముఖ్యమంత్రిని మారిస్తే ఎలా ఉంటుందంటూ ఆరా తీశారు. అయితే ఈ క్రమంలో కాంగ్రెస్ అధిష్ఠానానికి షాకింగ్ విషయాలు తెలిసొచ్చాయి. రాష్ట్ర నాయకత్వాన్ని మార్చాలన్న పిచ్చి ఆలోచన చేయొద్దు.. అలా చేస్తే ప్రభుత్వం నెల రోజుల్లోనే పతనమవుతుందని ఒక సీనియర్ ఎమ్మెల్యే కుండబద్దలు కొట్టారు. మారిస్తే ప్రభుత్వం ఒక్క రోజు కూడా మనుగడ సాగించలేదు అని మరో సీనియర్ నాయకుడు కూడా తేల్చిచెప్పారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంపై నమ్మకంతోనే తాను ప్రతిపక్ష పార్టీ నుంచి గెలిచి కూడా కాంగ్రెస్‌లో చేరానని, రేవంత్‌రెడ్డే లేకపోతే మేం ఈ పార్టీలో ఎందుకుంటామని మరో ఎమ్మెల్యే స్పష్టంచేశారు.

నాయకత్వంలో లోపాలు గుర్తిస్తే వాటిని సరిదిద్దుకోవడానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి గానీ ఏకంగా నాయకత్వాన్నే మార్చాలనుకోవడం ఆత్మహత్యాసదృశం అవుతుందని క్షేత్ర స్థాయి నుంచి కూడా పార్టీ అధిష్ఠానానికి అభిప్రాయాలు అందాయి. దీంతో రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని మార్చాలన్న అభిప్రాయానికి పార్టీ అధిష్ఠానం స్వస్తి చెప్పింది. ఈ విషయం ముఖ్యమంత్రికి తెలుసో లేదో తెలియదు గానీ ఆయన మాత్రం గేరు మార్చాలన్న నిర్ణయానికి వచ్చారు. ఇటీవలి కాలంలో ఆయనలో ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. మంత్రులతో నిర్మొహమాటంగా వ్యవహరిస్తున్నట్టు చెబుతున్నారు.

# పనితీరు బాగా లేకుంటే గుడ్‌బై చెప్పేస్తా

**ఆగస్టు 15 నుంచి వాట్సప్ గవర్నెన్స్‌లో 703 సేవలు**

బ్లాక్ మెయిల్ రాజకీయాలు మనం ఎప్పుడూ చేయం. కేంద్రం మనకు బాగా సాయం చేస్తోంది. సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయని చెప్పడం లేదు. ఇంకా చాలా పరిష్కరించాలి.. అదే మన లక్ష్యం. సేవ, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యమివ్వాలి. ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు పెంచి ఇస్తున్నాం. పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటున్నాం. ప్రతి రైతుకూ రూ.20వేల సాయం చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభిస్తాం. అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్లు మంజూరు చేశాం. రాజధాని ప్రాంతంలో పనులను పట్టాలెక్కించాం. పోలవరానికి రూ.12,500 కోట్లు కేంద్రం ఇచ్చింది. రాబోయే ఏడాదిన్నరలో ఆ ప్రాజెక్టును పూర్తిచేస్తాం. ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 నాటికి జాతికి అంకితం చేస్తాం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మరో నాలుగైదు నెలల్లో అది లాభాల బాట పడుతుంది. క్రిష్ సిటీలో పనులు ప్రారంభయ్యాయి. ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకున్నాం. వాట్సప్ గవర్నెన్స్‌తో సుమారు 500 సేవలు ఆన్‌లైన్‌లో అందిస్తున్నాం. ఆగస్టు 15 నాటికి 703 సేవలు ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. దీనివల్ల అవినీతి తగ్గుతుంది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పాలన అందించే అవకాశం ఉంటుంది. పాలసీలు ఎంత మంచివైనా అమలు చేయడంలో చిత్తశుద్ధి ఉండాలి. రాష్ట్రానికి అనేక పెద్ద కంపెనీలు వస్తున్నాయి. రాష్ట్రాన్ని 5 జోన్లుగా విభజించి అభివృద్ధి ప్రణాళిక తయారు చేస్తున్నాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి శ్రీకారం చుట్టాం.

**రాజకీయాల్లోకి ఆర్థిక ఉగ్రవాదులు వస్తున్నారు.. జాగ్రత్త**

భవిష్యత్తుపై ప్రజలకు నమ్మకం కలిగించే బాధ్యత మనపై ఉంది. ప్రజాసేవ చేసే కుటుంబాలను ప్రోత్సహిస్తున్నాం. నిత్యం ప్రజల మధ్య ఉంటేనే సాయం చేయగలం.. లేకుంటే ఏమీ చేయలేం. చిన్నచిన్న పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుందాం. మన ప్రవర్తన, అలవాట్లలో తప్పులుంటే మార్చుకుందాం.

## కాంగ్రెస్‌ది అవినీతి సర్కార్ అంటారు.. విచారణకు ఆదేశించరేం?: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

కేంద్రమంత్రిగా ఎందుకు విచారణకు ఆదేశించడం లేదో చెప్పగలరా అని అమిత్‌షాను ప్రశ్నించారు. కేంద్ర అత్యున్నత దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీతో అవినీతి కాంగ్రెస్ ప్రభుత్వంపై విచారణ జరపడానికి ఏం అడ్డు వస్తుందో తెలంగాణ ప్రజలకు వివరించాలన్నారు.

“ఢిల్లీలో కాంగ్రెస్‌తో భాజపా కుస్తీ.. తెలంగాణలో మాత్రం దోస్తీ అన్నట్లుగా సాగుతున్న కుమ్మక్కు రాజకీయాల వల్లే రేవంత్‌ను వెనకేసుకొస్తున్నారనే ఆరోపణలకు సమాధానం ఉందా? తెలంగాణ ప్రజల గొంతుకై నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న భారాసను ఒంటరిగా ఎదుర్కోలేక.. రేవంత్‌ను భాజపా పావుగా వాడుకుంటున్న మాట వాస్తవం కాదా? గతంలో ప్రధాని మోదీ వచ్చినప్పుడు ఏకంగా రాహుల్–రేవంత్ కలిసి ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. కానీ, దర్యాప్తునకు మాత్రం నేటికీ ఆదేశించలేదు.

ప్రధానిగా మోదీ, కేంద్రమంత్రిగా మీరు తెలంగాణకు వచ్చి కేవలం సీఎంపై అవినీతి ఆరోపణలు చేస్తే సరిపోతుందా? పట్టపగలు ప్రజాధనం లూటీ చేస్తూ ఢిల్లీకి మూటలు పంపుతున్న కాంగ్రెస్ సీఎం అక్రమాలకు కేంద్రం అడ్డుకట్ట వేయలేదా? దేశంలో నంబర్ వన్ స్థానానికి తెలంగాణ ఎదగడంలో కీలక పాత్ర పోషించిన కాళేశ్వరం ప్రాజెక్టుపై బురదజల్లడం అత్యంత దురదృష్టకరం. 8 మంది ఎంపీలను గెలిపించినా, ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణలోని ఒక్క ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా, కనీసం ఒక ఐఐటీ, ఐఐఎం, మెడికల్ కాలేజీ వంటి ఉన్నత విద్యాసంస్థలు మంజూరు చేయకుండా భాజపా చేస్తున్న అన్యాయన్ని నాలుగు కోట్ల ప్రజలు నిత్యం గమనిస్తూనే ఉన్నారు.

ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో పసుపు బోర్డుకు నయా పైసా కేటాయించకుండా పేరుకు పసుపు బోర్డు పెట్టి రిబ్బన్ కట్ చేస్తే ప్రయోజనమేంటి? సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పసుపు బోర్డు ఆఫీసును ప్రారంభించడం సమంజసమేనా? పేరుకు కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నా.. నిర్వహణ బాధ్యతలు ప్రైవేటుకే అప్పగించే ప్రయత్నాలకు స్వస్తి పలికి వరంగల్ యువత ఉపాధికి భరోసా ఇవ్వగలరా? కేంద్రంలో అధికారంలోకి వచ్చిన క్షణం నుంచి నేటి వరకు అడుగడుగునా తెలంగాణ వ్యతిరేకిగా వ్యవహరిస్తున్న భాజపా తెలంగాణలో ఎప్పటికీ అధికారంలోకి రాదు”అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఫలించిన 60 ఏళ్ల పోరాటం.. ఎల్లారెడ్డిగూడలో పార్క్ ఆక్రమణలు తొలగించిన హైడ్రా

మొదటి పేజీ తరువాయి

జీహెచ్‌ఎంసీ అధికారులు పట్టించుకోకపోవటంతో సాయిసారధి నగర్ వాసులు హైడ్రాను ఆశ్రయించారు. క్షేత్ర స్థాయిలో వివిధ శాఖలతో కలిసి హైడ్రా అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి.. ఇవాళ ఆక్రమణలు తొలగించారు. 60 ఏళ్ల పోరాటం ఫలించిందని స్థానికులు హైడ్రా అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# చల్లంగా చూడమ్మా..!

## గ్రామదేవతలకు మొక్కులు సమర్పణ

మొదటి పేజీ తరువాయి




విశ్వావసునామ సంవత్సరం ( 2025) జూన్? 26 నుంచి నెల రోజుల పాటు ఆషాఢమాసం కొనసాగుతోంది.

తెలంగాణవ్యాప్తంగా బోనాల పండుగను మస్తు సంబురంగ చేసుకుంటున్నారు. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు, నృత్యాలతో శ్రావణం దాకా సంబురాలు జరుపుకుంటారు. కొత్త కోడలు ఆషాఢంలో అత్తగారింట్లో ఉండకుండా పుట్టింటికి వెళతారు. ఆడవాళ్లు అరచేతిలో గోరింటాకు పెట్టుకుని చూసుకుని మురిసిపోతారు.

ఆషాఢం జులై నెల 24 తో ముగుస్తది. ఈ మాసంలో కొన్ని ప్రత్యేక పండుగలు జరుపుకుంటారు. హైదరాబాద్‌లో ఈ రోజు ( జూన్? 29) గోల్కొండ బోనాలు ప్రారంభమైనాయి. . హరిబౌలిలోని అక్కన్న, మాదన్నల ఆలయంలో బోనాలు సమర్పిస్తారు.

గ్రామాల్లోని ఇళ్లన్నీ బంధువుల రాకతో, ఇంటి పరిసరాలన్నీ పచ్చని మామిడి తోరణాలతో కళకళలాడుతాయి. గ్రామ దేవతలకు పూజలు జరుగుతాయి. వర్షాలు బాగా కురవాలని, పంటలు మంచిగా పండాలని అందరు ఆరోగ్యంగా ఉండాలని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేస్తారు. కొత్తగా పెండ్లైన జంటలను ఆషాఢ మాసంలో ఒకచోట ఉండనియ్యరు. ఆషాఢమాసం పోయి శ్రావణమాసం వచ్చాక బిడ్డకు సారె పెట్టి సాగనంపడం సంప్రదాయంగా కొనసాగుతున్న ఆచారం..

## నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి

మొదటి పేజీ తరువాయి

నక్సలిజాన్ని తుదముట్టించాలా లేదా? మీరే చెప్పండి. 2026 మార్చి 30 లోపు దేశంలో నక్సలిజం లేకుండా చేస్తాం. నక్సలైట్లు తక్షణమే హత్యాకాండ ఆపేసి లొంగిపోవాలి. నక్సలైట్లు త్వరగా జనజీవన స్రవంతిలోకి రావాలి. ఇప్పటికే 10వేల మంది నక్సలైట్లు లొంగిపోయారు.. జన జీవన స్రవంతిలోకి వచ్చేశారు. తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం..

తెలంగాణలో భాజపా తప్పక అధికారంలోకి వస్తుంది. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే భాజపా విజయం ఖాయమైందని తెలుస్తోందన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎంపీ అర్వింద్ నిజామాబాద్‌కు పసుపుబోర్డు సాధించారు. పసుపుబోర్డు ప్రధాన కార్యాలయాన్ని కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటు చేస్తున్నాం. మోదీ ఏదైనా చెప్పారంటే అది తప్పకుండా చేసి చూపిస్తారు. నిజామాబాద్ రైతులు పసుపుబోర్డు కోసం 40 ఏళ్ల పాటు పోరాటం చేశారు. నిజామాబాద్ రైతులు పండించిన పసుపు భవిష్యత్‌లో ప్రపంచమంతా ఎగుమతి అవుతుంది. పసుపుబోర్డు కార్యాలయం ఏర్పాటుతో స్థానిక రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలగనున్నాయి. భారత్ ఆర్గానిక్ లిమిటెడ్, భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్ కూడా నిజామాబాద్‌లోనే ఏర్పాటవుతున్నాయి. భారత్ ఎక్స్‌పోర్టు లిమిటెడ్‌తో నిజామాబాద్ పసుపు అమెరికా, యూరప్‌కు ఎగుమతి అవుతుంది. భారాస సర్కార్ అవినీతికి పాల్పడిందా? లేదా? ధరణి పోర్టల్, కాళేశ్వరం.. ఇలా అనేక అంశాల్లో భారాస ప్రభుత్వం అవినీతికి పాల్పడింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఢిల్లీకి ఏటీఎంగా మార్చేసింది. తెలంగాణలో భారాస పోయింది.. కానీ, అవినీతి పోలేదు” అని అమిత్ షా అన్నారు. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపీలు ధర్మపురి అర్వింద్, లక్ష్మణ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు సభలో పాల్గొన్నారు.

## రైతును రారాజు చేయాలనేది నరేంద్రమోదీ నినాదం

మొదటి పేజీ తరువాయి

నిజామాబాద్: నరేంద్రమోదీ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. నిజామాబాద్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం స్థానిక పాలిటెక్నిక్ మైదానంలో ఏర్పాటు చేసిన రైతు సమ్మేళన సభలో మరో కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రసంగించారు.

“పసుపు బోర్డు కోసం ఇందూరు రైతులు గల్లీ నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేశారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌ను ఢిల్లీలో పసుపు అర్వింద్ అంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమిత్ షా ఆదేశాలతో నిజామాబాద్‌లో పసుపుబోర్డు ఏర్పాటు చేశారు. దీంతో పాటు జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా నిజామాబాద్ వ్యక్తినే నియమించారు. రైతును రాజు చేయాలనేది గత నినాదం. రైతును రారాజు చేయాలనేది నరేంద్రమోదీ నినాదం. రైతులంతా మోదీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి.. అండగా ఉండాలి. తెలంగాణలో అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారు. భాజపాకు ఒక్కసారి అవకాశమివ్వండి” అని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు బాధ్యత మాది కాదు

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేసిన చేసిన ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు తెలంగాణ ప్రజలు, రైతాంగం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నానని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్‌షా ప్రారంభించిన విషయం తెలిసిందే. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. నేషనల్ కో–ఆపరేటివ్ ఎక్స్‌పోర్ట్ లిమిటెడ్‌ను కూడా తెలంగాణలో ఏర్పాటు చేస్తామని హోంశాఖ మంత్రి ప్రకటించినట్లు తెలిపారు. నేషనల్ కో–ఆపరేటివ్ ఆర్గానిక్ లిమిటెడ్‌కి సంబంధించిన బ్రాంచ్ ఆఫీస్‌ను కూడా తెలంగాణలో ఏర్పాటు చేయబోతున్నట్లు అమిత్‌షా వెల్లడించారని చెప్పారు.

“భాజపా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోంది. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు వాటిని అమలు చేయాలని భాజపాను అడుగుతోంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధత్య మాది కాదు. కేవలం భాజపా ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత మాత్రమే మాది. కాంగ్రెస్ హామీలను రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేయాలి. మోదీ తెలంగాణకు ఏం ఇచ్చారు?కిషన్‌రెడ్డి ఏం తెచ్చారనే విచిత్ర వాదన వినిపిస్తోంది. అధికారంలో కాంగ్రెస్ నేతలు ఉండి హామీలు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై వేయడం ఏంటి? ఇచ్చిన హామీలను కాంగ్రెస్ కచ్చితంగా అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేస్తున్నా”అని కిషన్‌రెడ్డి అన్నారు.

# గోశాలలో మొక్కలు నాటిన ప్రజా హృదయం స్వచ్ఛంధ సేవా సంస్థ......

- ఒక చెట్టు గాలి 4 ఏసీలతో సమానం......
- హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు. ద్యైద వెంకన్న...



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 30**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రజాలీపేట రోడ్లో ఉన్న(పాత కామధేను గోశాల) ఇప్పుడు ప్రశాంత్ పరివార్ బోడ గోకులం ట్రస్ట్ (గోశాల)పునర్ ప్రారంభోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.......జూన్ నెల రోజులు ఐపోవస్తున్న ఇంతవరకు వర్షాలు పడకపోవడం మానవులు చేసిన తప్పిదాలకు ఇది ఒక నిదర్శనం అని అన్నారు.పూర్వం వర్షాకాలం వచ్చింది అంటే జూన్ పస్టు నుంచి.మొదలు కొని ఆగష్టు వరకు బాగా వర్షాలు కురిసేవి అని తెలిపారు.అనాడు చెట్లను నరికి వెయ్యడం తక్కువగా ఉండేది. కాని నేడు రియల్ ఎస్టేట్ వ్యాపారంతో మరియు రోడ్ వెడల్పు పేరుతో 30 నుంచి 100 సంవత్సరాల వృక్షాలను మిషిండ్లతో లేలమట్టం చేస్తున్నారు ఈ మధ్యకాలంలో ఒక పని ఉండి కేసంముద్రం వెళ్ళాను రోడ్ వెడల్పు పేరుతో 70 సంవత్సరాల వృక్షాలను నరికి వేశారు.ఇలా చేసుకుంటూ పోతే రాబోయే భావితరాల పిల్లలు సగటున 30 సంవత్సరాలు కూడా బ్రతుకరని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మానవులు చేసిన తప్పిదాలను మరలా చేయకుండా ప్రతి ఒక్కరు బాధ్యతతో మొక్కలు నాటి వాటిని వృక్షలుగా చెయ్యాలని కోరారు ఈ కార్యక్రమంలో గోశాల నిర్వకులు బోడా ప్రశాంత్. జంగాల వెంకటేష్. సోమ శ్రీనివాస్. కృష్ణమూర్తి. ఆకారపు విశ్వానాదం. తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం ను దూషించిన మాజీ శాసనసభ్యులు వొడితెల సతీష్ క్షమాపణ చెప్పాలి.

- ఎర్రోళ్ల చైతన్య యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి హుస్నాబాద్



**జనసముద్రం న్యూస్ హన్మకొండ జూన్30:**
హుస్నాబాద్ శాసనసభ్యుడిగా,రాష్ట్ర మంత్రిగా బలహీనవర్గాల నాయకుడిగ, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న నాయకుడు పొన్నం ప్రభాకర్ ఆశీర్వదించి గెలిపించిన హుస్నాబాద్ ప్రాంత ప్రజలను గుండెల్లో పెట్టుకొని ఈ ప్రాంత అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ఆ దిశగా పనులు చేస్తున్న ప్రభాకర్ పై మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ ఏం చేయడం లేదు అని అవగాహన లేకుండా కేవలం రాజకీయ కోణంలో మాట్లాడడం సరికాదు హుస్నాబాద్ ప్రాంతంలో గెలిచిన నాటి నుంచి నేటి వరకు అభివృద్ధి పనులకు వందల కోట్ల రూపాయల నిధులు తీసుకువస్తా ఉన్నారు.. హుస్నాబాద్ పట్టణ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులకు నిధులు కేటాయించడం పనులు ప్రారంభం కావడం జరిగింది ప్రస్తుతం పనులు కూడా జరుగుతా ఉన్నాయి అయినా మాజీ ఎమ్మెల్యే కి ఆ పనులు కనపడటం లేదు. ఎందుకంటే వారు హుస్నాబాద్ కు రావడం లేదు.. రహదారుల నిర్మాణాలకు నిధులు కేటాయించడం పనులు కూడా జరుగుతున్నాయి అయినా సతీష్ కుమార్ కి ఆ పనులు కనబడడం లేదు ఎందుకంటే వారు నియోజకవర్గానికి రావడం లేదు హుస్నాబాద్ పట్టణంలో జంక్షన్లు సుందరీకరణ జరిగాయి అయినా అభివృద్ధిని జీర్ణించుకోలేక జంక్షన్లు ఎందుకు అని మాట్లాడుతున్నారు సతీష్ కుమార్ హుస్నాబాద్ లో మెడికల్ కాలేజ్ ఇస్తామని ప్రియాంక గాంధీ అన్నమాట వాస్తవం.. మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సిద్దిపేటలో మెడికల్ కాలేజ్ పెట్టినప్పుడు హరీష్ రావు కి మద్దతుగా మన ప్రాంత ఎస్టీల జనాభాను ఆధారం చేసుకుని వారు మెడికల్ కాలేజ్ తీసుకుపోయారు ఆ రోజున మీరు మనకే మెడికల్ కాలేజ్ కావాలి అని ఉంటే వచ్చేది ఆ మెడికల్ కాలేజీ రాకుండా మన ప్రాంత జనాభాను కూడా చూపించి మరి వారు లబ్ది పొందారు ఆ తప్పు గత ప్రభుత్వం చేసింద పొన్నం ప్రభాకర్ గెలిచిన తర్వాత ఈ ప్రాంతంలో వైద్య సదుపాయాలకు విద్య మౌలిక వసతులకు పారిశ్రామిక ప్రాంతంగా హుస్నాబాద్ ఉండాలని దృఢ సంకల్పంతో వారు పనిచేస్తూ ముందుకు పోతున్నారు మొన్నటి సభలో 50 పీజీ మెడికల్ సీట్లు మన ప్రభుత్వాసుపత్రిలో ప్రారంభిస్తున్నట్లు ఆరోగ్య శాఖ మంత్రి ప్రకటించారు... ఇంజనీరింగ్ కాలేజ్ తీసుకువచ్చారు... అడ్వాన్స్ టెక్నాలజీ ట్రైనింగ్ సెంటర్ తీసుకువచ్చారు... వారి ఆలోచన అంతా ఈ ప్రాంత అభివృద్ధిపై ఉన్నప్పటికీ మీరు మాత్రం విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు... గత ముఖ్యమంత్రి మీకు దగ్గరగా ఉన్నప్పటికీ ఆశించినంత ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేదని ఇక్కడ ప్రజలు బాధపడ్డారు ఎన్నోసార్లు అనుకున్నారు మీకు కూడా తెలుసు. ఇవాళ హుస్నాబాద్ లో మండల పరిషత్ కు సంబంధించిన స్థలంలో మున్సిపల్ బిల్డింగ్ కట్టించి ఎవరు చెప్పిన వినకుండా ఐటీసీ బిల్డింగును ఓ గ్రామంలోని మూలకు పడేశారు... దానివల్ల ఎంతోమంది రవాణా సౌకర్యం లేక పనిగట్టుకొని అక్కడికి పోవాలంటే ఇబ్బంది పడి నానా తంటాలు పడుతున్నారు.... ఎవరి మాట వినకుండా మీరు ఆనాడు ఆ భవనం అక్కడ కట్టించారు అక్కడ కట్టించకుండా ఇవాళ మండల పరిషత్ స్థలంలో కట్టించి ఉంటే బాగుండేది అందరికీ అనుకూలంగా ఉండేది.. ఇవాళ ఎంతోమంది ఎమ్మార్వో ఆఫీసు దూరంగా ఉందని మంత్రి కి వినతి పత్రాలు ఇస్తున్నారు... అన్ని డిపార్ట్మెంట్లకు సంబంధించిన శాఖలు అక్కడ ఉండటం వల్ల ఏ పని మీద వెళ్లాలన్న ఇబ్బందులు పడుతున్నారులి ప్రజల అభిప్రాయాలను మీరు ఏనాడు గౌరవించలేదు మీ చుట్టూ ఉన్న నలుగురు చెప్పింది మాత్రమే విన్నారు అందుకే ప్రజలు మిమ్ములను ఓడించారు మీతో ఉన్న మేము కూడా బయటికి రావడం జరిగింది మీరు ఉత్తములుగా విద్యావంతులుగా మాట్లాడే మాటను అవగాహనతో మాట్లాడండి కానీ ఇంకోసారి బలహీనవర్గాల నాయకుడైన మా ప్రభాకర్ ని నోటి దురుసుతో ఇష్టం ఉన్నట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు అని హెచ్చరిస్తూ ఖచ్చితంగా మీరు మంత్రికి క్షమాపణ చెప్పాలని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ తరఫున పక్షాన డిమాండ్ చేస్తున్నా.

# ప్రభుత్వ కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ రాజకీయ వేదికలుగా వాడుకోవడం తగదు

- ఎమ్మెల్యే అధికార దుర్వినియోగానికి పరాకాష్ట
- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్



**జనసముద్రం న్యూస్ : జూన్ 29 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**
ప్రభుత్వ పరంగా అధికారికంగా నిర్వహించే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను, కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ పార్టీ ప్రచార వేదికలుగా మార్చుకుంటుండటం తీవ్ర అభ్యంతరకరమని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్ ఆరోపించారు. ఆయన నేడు మీడియా సమావేశంలో మాట్లాడారు. నిన్న మండల కేంద్రంలో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ వంటి ప్రజలకు నేరుగా లబ్ధి చేకూర్చే ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలని, ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే హాజరు కాగా, తహసిల్దార్, ఎంపీడీవో తదితర మండల స్థాయి అధికారుల సమక్షంలోనే ఇష్టారీతిన అడ్డగోలుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేదికపై ఎలా పాల్గొంటారని అడ్డుకోవాల్సిన అధికారులు ఎలా చూస్తూ ఉండిపోతారని ప్రశ్నించారు. అయితే, ఈ కార్యక్రమాన్ని పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలా మార్చడం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బహిరంగంగా వేదికలపై పాల్గొనడం ప్రజాస్వామ్య వ్యవస్థపై సూటిగా దాడి చేయడమేనని ఆయన విమర్శించారు. “ఇది సాధారణ పార్టీ కార్యక్రమం కాదు. ప్రభుత్వ నిధులతో నిర్వహించే అధికారిక కార్యక్రమం. ఇలాంటి వేదికపై పార్టీ నాయకులకు ప్రాధాన్యత కల్పించి, రాజకీయంగా హంగామా చేయడం తగదు. ఇది ప్రజల పన్నుల పైసలతో నిర్వహించబడే కార్యక్రమం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రైవేట్ సభ కాదని వారు గుర్తుంచుకోవాలి” అని ప్రదీప్ కుమార్ అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని అప్పుడు గగ్గోలు పెట్టిన ప్రస్తుత ఎమ్మెల్యే ఇప్పుడు తానూ అదే తీరును ప్రదర్శించడం సిగ్గుచేటన్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులైన తహసీల్దార్, ఎంపీడీఓలు మౌనంగా ఉండడం, చర్యలు తీసుకోకపోవడం వారి నిర్వాహణా వైఫల్యానికి నిదర్శనమన్నారు. “తహసిల్దార్, ఎంపీడీవో వంటి అధికారులు అధికారిక ప్రమాణాలు పాటించకుండా, పార్టీ కార్యకలాపాలకు కళ్లెం వేయకుండా ప్రేక్షక పాత్ర వహించడం ఖండనీయం. ప్రభుత్వ కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమంలా మారిన దానికి స్థానిక తహసీల్దార్ ఎంపీడీఓలు పరోక్షంగా సహకరించినట్లేనని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి” అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును ఉద్దేశించి మాట్లాడుతూ... మీరు ప్రజాప్రతినిధిగా ఉండి అధికారిక వేదికను పార్టీ ప్రయోజనాలకు వాడుకుంటే ఎలా? మీరు గతంలో ప్రతిపక్షంలో ఉండగా అప్పటి అధికార పక్షాన్ని విమర్శించారని మీరు కూడా ఇప్పుడు అధికారంలో ఉన్నప్పుడు ఇదే తీరును ప్రదర్శించడం మీ దంద వైఖరికి నిదర్శనం కాదా అని నిలదీశారు. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో మీ పార్టీ నాయకులను ఎలా వేదికపై కూర్చుండ పెడతారని ప్రశ్నించారు ప్రభుత్వ కార్యక్రమాన్ని పార్టీ కార్యక్రమంగా మార్చిన దానికి ఎమ్మెల్యే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ చర్యలన్నీ పరిపాలనా వ్యవస్థను అపహాస్యం చేయడమే” అని అన్నారు. అధికారం తాత్కాలికమేనని ఎప్పటికీ శాశ్వతం కాదని, కానీ పరిపాలనా వ్యవస్థ ప్రజలందరికీ వర్తిస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టారీతిన వ్యవహరిస్తూ అధికారిక వేదికలను రాజకీయ వేదికలుగా వాడుకుంటే, భవిష్యత్తులో ప్రజా అగ్రహానికి గురవుతారని హెచ్చరించారు.

8

# నల్లగొండ మెడికల్ కళాశాలలో అన్ని సమస్యలే



**జన సముద్రం నల్గొండ జూన్ 30**
ప్రభుత్వం ఇటీవల మెడికల్ కళాశాలలను ప్రారంభించింది నల్లగొండ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అప్పుడే సమస్యలు వేధిస్తున్నాయి కళాశాల ప్రారంభం నుంచే తాగునీటి సమస్య ఉందని విద్యార్థులు వాపోతున్నారు నల్గొండ శివారులో నిర్మించిన ఈ కళాశాలను నడక మార్గంలో చేరుకోవడం కష్టంగా మారింది బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు కళాశాలకు వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారు కళాశాలలో ప్రొఫెసర్ల కొరత కూడా వేధిస్తుంది ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.



# ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

**జన సముద్రం దేవరకొండ జూన్ 30**
బిఆర్ఎస్వి దేవరకొండ మండల అధ్యక్షులు పాత్లావత్ లక్ష్మణ్ నాయక్ నిబంధనలకు విరుద్ధంగా యూనిఫామ్ స్టేషనరీ, పుస్తకాలు విక్రయాలు నిర్వహిస్తే దాడులు చేస్తాం ఫీజుల నియంత్రణపై విద్యాశాఖ నిఘ కరువు విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు దోపిడీకి పాల్పడుతున్న విద్యాశాఖ అధికారులు తనిఖీలు శూన్యమనీ విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ రంగురంగుల బ్రోచర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో అడ్మిషన్ల ముసుగులో ఫీజులు మోత మోగిస్తున్నాయి గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి ఆయా ఆయా పాఠశాలను సీజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను

# ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ప్రారంభించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా (జూన్.29) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ మండల పరిధిలోని జమీలాపేట గ్రామంలో గ్రామానికి చెందిన ఎరకలి క్రాంతి గౌడ్ నూతనంగా ఏర్పాటు చేసిన సుమిల చైనీస్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.అనంతరం బొక్క జైపాల్ రెడ్డికి ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కాటేపల్లి గోపాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కొమ్మిడి సుభాష్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ పాండు గౌడ్,రాయరావుపేట మాజీ సర్పంచ్ బోర్ర రమేష్,మాజీ ఉపసర్పంచ్ తిప్పరబోయిన శ్రీకాంత్ యాదవ్,కో ఆప్షన్ సభ్యులు చంద్రారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ పోలగని రాజు గౌడ్,నాయకులు ఎరుకలి దర్శన్ గౌడ్,జక్కి నగేష్,దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పచ్చిమట్ల వంశి గౌడ్,ముక్కెర నరసింహ,ముద్దపురం రమేష్,మల్లికార్జున్ రెడ్డి,బండారు మహేష్,అంజి,మహేష్,దొంతిరెడ్డి కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 3 న బోడుప్పల్ లో బోనాల జాతర



- 4 న బలిగంప,రంగం కార్యక్రమం
- నిర్ణయించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్దలు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.30)**
జనసముద్రం న్యూస్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ బంగారు మైసమ్మ దేవాలయంలో ఆదివారం రోజున గ్రామ పెద్దలు అందరూ కలిసి బోనాల పండుగ సమావేశం నిర్వహించారు.అందరూ సమిష్టిగా ఆగష్టు 3 వ తేదీ నాడు బోనాల జాతర నిర్వహించడానికి కార్పొరేషన్ పెద్దలందరూ నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కార్పొరేటర్ పోగుల నర్సింహా రెడ్డి,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం



**జన సముద్రం దేవరకొండ జూన్ 30**
బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ బిఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు ఆదివారం దేవరకొండ పట్టణంలో ఆయన మాట్లాడుతూ అక్రమంగా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు మీ ఉడుత ఊపులకు అక్రమ అరెస్ట్ లకు మీ తాటాకు చప్పుళ్లకు అస్సలే బయపడేదే లేదు అని ఆయన అన్నారు మహా టీవీ చిన్న గ్లాస్ పగులుతేనే బాధడుతున్నారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కేటీఆర్పై అసత్య ప్రచారం చేసిన మహా టీవీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు ఇక్కడ రేవంత్ రెడ్డి అక్కడ చంద్రబాబు నాయుడు హైరానా చేస్తున్నారు అని ఆయన తెలిపారు మహా టీవీ యాజమాన్యం కేటీఆర్ గారి పై వ్యక్తిగతంగా ఆరోపణలు చేసింది అని ఆయన తెలిపారు కేటీఆర్ గారితో పాటు వారి కుటుంబసభ్యుల పరువు తీసే విధంగా ప్రసారాలు చేశారు అని ఆయన అన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది



**చిగురుమామిడి జన సముద్రం న్యూస్ జూన్ 29,**
ఈ రోజు నవాబుపేట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది ... ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్ , మండల ఉపాధ్యక్షుడు ఠాగూర్ నరేందర్ సింగ్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్ , మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు కాంతాల మైపాల్ రెడ్డి, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు పిల్లి కొమురయ్య, గ్రామ ఉపాధ్యక్షుడు కొక్కిస శ్రీనివాస్ గౌడ్ , మండల యూత్ నాయకులు గొట్టే రఘు బాబు , సంతోష్ , ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గూళ్ల కనకయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయిని సంపత్ , గుల్ల రాజు ,ఠాగూర్ దిలీప్ సింగ్, ఏడెల్లి సమ్మయ్య, పిల్లి స్వామి ఠాగూర్ ధర్మేందర్ సింగ్, మల్లేశం,తదితరులు పాల్గొన్నారు..

# భారత్ దేశ భూమి జాతియం చేయాలి, ఆది బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయం

● చింతల యాదయ్య (సీనియర్ నాయకులు,సీపీఎం,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా)





**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జూన్.30) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**
ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 220వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ ఆదివారం రోజున ముఖ్య అతిధిగా చింతల యాదయ్య (సీనియర్ నాయకులు,సీపీఎం,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.యాదయ్య మాట్లాడుతూ డా.బాబాసాహెబ్ అంబెద్కర్ లాంటి మహనీయుడిని ప్రతినిత్యం స్మరించుకోవడం చాలా గొప్ప నిర్ణయం. డా బాబాసాహెబ్ అంబేద్కర్ భూమిని జాతియం చేయాలి అని చెప్పారు.అందరికి ఓటు హక్కు ఇచ్చారు.మహిళా స్వతంత్ర ప్రదాత,రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సృష్టికర్త,కార్మిక హక్కుల ప్రధాత ఇలా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ లేకుండా మనిషికి స్వేచ్ఛ జీవిగా బ్రతికేవారు కాదు.అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కారు.భారత దేశంలో ఉన్న సబండ వర్గాలకి చెందిన వారు. డా.బాబాసాహెబ్ తప్ప భారత దేశానికి ఏ ఒకరు కూడా ఇలాంటి అద్భుతమైన రాజ్యాంగాని రచించలేకపోయేవారు.ప్రపంచ మేధావి అయినా డా.బాబాసాహెబ్ అంబెద్కర్ 18 డిగ్రీలు చదివి,ప్రపంచంలో ఉన్న 60 దేశాల రాజ్యాంగాలు చదివి మన భారతదేశా పరిస్థితులకు అనుగుణంగా భారత రాజ్యాంగాని లింకించడం వల్లనే ఈరోజు భారత దేశం శాశ్వశాలమంగా ఉంది అని తెలియజేసారు. ప్రతివారం ఇలా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణ స్వీకారం చేయించటం భారత రాజ్యాంగ స్పూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడమే అని తెలియజేసారు.ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. డా.బాబాసాహెబ్ అంబెద్కర్ పీపుల్ ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించి నేటికీ 80 సంవత్సరాలు గడుస్తున్నా సందర్భంగా ఈరోజు అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆ సంస్థ ముఖ్య ఉదేశ్యం తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మేకల దాస్ (అద్యక్షులు, అంబేద్కర్ యువజన సంఘం), కె.నర్సింగ్ రావు(అద్యక్షులు, గంగాపుత్ర సంఘం, ఘట్కేసర్ మున్సిపాలిటీ), ఎన్.సబిత, కడమంచి యాదగిరి,ె ఽ.గణేష్,, సి.శ్రీకాంత్ గౌడ్, పి.శ్రీనివాస్, ఇ.జగదీష్, బోడు నర్సింగ్ రావు, బి.గణేష్ గౌడ్, ఇ.విష్ణు, సి.నిఖిల్, సి.ఉపేందర్, జె.అఖిల్, బి.యాకేశ్, లలిత్ ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.ూ

# కి,,శే,,రాథోడ్ రమేష్ విగ్రహావిష్కరణ మరియు స్మారక స్మృతివనం ప్రారంభోత్సవములో పాల్గొన్న ఆత్రం సుగుణక్క






**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూన్ 30**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మాజీ ఎంపిగా శాసనసభ్యులుగా,మరియ జడ్పీ ఛైర్పర్సన్ సభ్యులు కి,,శే,,రాథోడ్ రమేష్ విగ్రహావిష్కరణ మరియు స్మారక స్మృతివనం ప్రారంభోత్సవములో పాల్గొన టి పి సి సి వైస్ ప్రెసిడెంట్, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క నివాళులు అర్పించారు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో తెలుగుదేశం పార్టీలో జడ్పిటిసి నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ గా మరియు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా రాథోడు రమేష్ ఎన్నో ఎనలేని సేవలు చేశారు. ఆయన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు మంచి పేరు పొందిన వ్యక్తి నేడు రాజకీయంలో లేకపోవడం చాలా బాధాకరం ఆయన నేటి యువ నాయకులకు రాజకీయ మార్గదర్శకనేతగా ఎదుగుతున్న తరుణంలో వారి యాదిని స్మరిస్తూ నేడు ప్రథమ వర్ధంతి సభ జరుపుకోవడం బాధాకరమని సుగుణక్క అన్నారు, ఈ కార్యక్రమంలో రాథోడ్ రమేష్ కుటుంబ సభ్యులు, నాగపూర్ మాజీ సర్పంచ్ సునీల్ జాదవ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభిలాషులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని రాథోడ్ రమేష్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# రామకృష్ణాపూర్ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక





**జనసముద్రం రామకృష్ణాపూర్ జూన్ 29**
స్థానిక భీమా గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన సమావేశం లో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది.కమిటీ గౌరవ అధ్యక్షులు గా రామిడి కుమార్ పటేల్,అధ్యక్షులు గా గాండ్ల సమ్మయ్య పటేల్,ఉపాధ్యక్షులు గా ఆత్మకూరి మహేందర్ పటేల్, మిట్టపల్లి సుధాకర్ పటేల్,పొనగంటే సత్తయ్య పటేల్,ఆశనవేణి సత్యనారాయణ పటేల్,ప్రదాన కార్యదర్శిగా అలుగుల సత్తయ్య పటేల్, ముఖ్యసలహాదారులుగా పల్లె రాజు పటేల్, కోశాధికారిగా మేకల సురేందర్ పటేల్, సలహాదారులుగా కొల శ్రీనివాస్ పటేల్, దామర కొండ భీమయ్య పటేల్, కార్యదర్శిగా పెరుక క్రాంతి పటేల్,ఉప్పరి చంద్రమౌళి పటేల్, వీరమళ్ళ రాజయ్య పటేల్,రెంటం రవి పటేల్,సహాయ కార్యదర్శి గా ఇందూరి నారాయణ పటేల్, సామంతుల రాజన్న పటేల్,రామిడి రాజన్న పటేల్,రాంశెట్టి లక్ష్మణ్ పటేల్,ప్రచార కార్యదర్శిగా నరెడ్ల వెంకన్న గార్లు ను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్బంగా నూతన అధ్యక్షులు గాండ్ల సమ్మయ్య పటేల్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు.యూత్ కమిటీ గౌరవ అధ్యక్షులుగా మంద వేణుగోపాల్ పటేల్, అధ్యక్షులుగా ఆర్నె సతీష్ పటేల్, ఉపాధ్యక్షులుగా భీమ శరత్ పటేల్,సిద్ధం అనిల్ కుమార్ పటేల్, దబ్బేట సంతోష్ పటేల్,ప్రధాన కార్యదర్శిగా రామిడి లక్ష్మీకాంత్ పటేల్, సహాయ కార్యదర్శిగా భీమ మహేందర్ పటేల్,గడ్డం సాయి ప్రణయ్ పటేల్, కోశాధికారిగా గోనె రాజేందర్ పటేల్, సోషల్ మీడియా ఇన్చార్జిగా మల్యాల బాలకృష్ణ పటేల్, ప్రచార కార్యదర్శిగా మాదాస్ రాజకుమార్ పటేల్ లను ఎన్నుకోవడం జరిగింది.

# పెట్టుబడి సాయంతో రైతుల్లో ఆనందం - ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ఏక కాలంగా రెండు లక్షల రైతుల రుణమాఫీ చేసిన కాంగ్రెస్ కు కృతజ్ఞతలు.





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రైతులతో సమావేశం లో రైతులతో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకున్న బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మ న్ పంటల సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం నగదు విడుదల చేయడం పట్ల రైతుల్లో ఆనందం నెలకొందని బర్రె జహంగీర్ భువనగిరి మున్సిపల్ చైర్మన్ అన్నారు. ఆదివారం ఆయన రైతులతో కలిసి వారి సమస్యలు, పెట్టుబడి సాయం అందిందా లేదా అంటూ ఆర తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ వ్యాప్తంగా 9 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు ప్రతి ఒక్క రైతుకు సుమారు 15 ఎకరాలకు వరకు అందినట్లు ఆయన అన్నారు. కొంత మంది రైతుల అకౌంట్లు మారటంతో పాటు ఆధార్ కార్డు పేర్లు తప్పులు దొర్లటం లాంటి సమస్యలతో పెట్టుబడి సాయం జమ కాలేదని. వీటిని సరిచేసే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైందని. వీరికి సైతం వానాకాలం సాగు ప్రారంభంలోనే ప్రభుత్వం రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని. ఎకరాకు రూ.12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు పెద్దబడి సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించందని మరియు ఏక కాలంగా రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేసిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమ లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తుందని ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో రైతులు,రైతు కూలీలు, మాజీ కౌన్సిలర్ బళ్లెం శ్రీరాములు,కుర్మ సుధాకర్, ఏడబోయిన అరుణ్, తోట కార్తీక్,లోకదాస్ స్వామి, ఏడవెల్లి శ్రీను,మద్యల కరుణ,లోకదాస్ భాగ్య పాల్గొన్నారు.

# కి.. శే..రాథోడ్ రమేష్ విగ్రహావిష్కరణ సంస్మరణ సంస్కృతి వనం ప్రారంభోత్సవంలో హాజరై ఆయన విగ్రహానికి నివాళులర్పించిన ఎస్.కె గ్రూప్ చైర్మన్ జె కృష్ణ



**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూన్ 30**
ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎంపీ. ఎమ్మెల్యే. జిల్లా జడ్పీ చైర్మన్ కి. శే. రాథోడ్ రమేష్ విగ్రహఆవిష్కరణ సంస్మరణ సంస్కృతివనం ప్రారంభోత్సవనికి ఎస్ కె గ్రూప్ చైర్మన్ జె కృష్ణ ఆదివారం హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీగా ఎమ్మెల్యేగా జెడ్పి చైర్మన్ గా ఉన్నత పదవులు పొంది ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ప్రజలకు ఎన్నో ఎనలేని సేవలు చేశారు. ఆయనను కొన్నాడారు. ఆయన వెంట ఎస్ కె గ్రూప్ సభ్యులు జాదవ్ రమేష్. ఆత్రం నారాయణ. శత్రుఘన్. తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల మంచిర్యాల్ జిల్లా నూతన కమిటీ



**ఖానాపూర్ నియోజక వర్గం జన సముద్రం న్యూస్ జూన్ 30**
అదివారం రోజున మంచిర్యాల్ జిల్లా తెలంగాణ ఉద్యమ కళాకారుల నూతన కమిటీ ఏర్పాటు కోసం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కార్యవర్గాసభ్యులు కొండుకూరి రాజు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కార్యవర్గసభ్యులను ఎన్నుకోవడం జరిగింది కమిటీ సభ్యుల గౌరవ అధ్యక్షు- రెడ్డిపోషం అధ్యక్షులు- చొప్పదండి కిషన్ ఉపాధ్యక్షులు- నూనెమానస ప్రధాన కార్యదర్శి- బబ్బెర రాజేందర్ ముఖ్య సలహా దారుడు- కొండపర్తిసది (రిథం సది) సలహాదారుడు- కొయ్యాల లింగయ్య కోశాధికారి- సంబోదు మధుకర్ ప్రచారకార్యదర్శి-తోటపెల్లి రాజేష్ సంయుక్త కార్యదర్శి-లిఆవునూరి సత్తయ్య కార్యదర్శులు- కట్లలి సత్యనారాయణ , రేగుంట హరీష్ ,బెక్కాం నరేష్. కార్యవర్గ సభ్యులు బి లిబేర స్టాలిన్ రాజ్,జూపాక వివేక్,మాడేపు మంజుల,చల్ల వెంకటేష్,పులిపాక రమ్య,జంగం ప్రవళిక,కనుకుంట్ల కిషోర్ కుమార్,జంజీరాల దినేష్ కుమార్,మర్రికొండ కృష్ణ కుమార్.లిరాష్ట్ర కోశాధికారి మహంకాళి శారద రాష్ట్ర సాంస్కృతిక విభాగము కొంకటి రాజేశ్వరి ఎన్నుకోవడం జరిగింది తెలంగాణ ఉద్యమంలో ముందుండి తెలంగాణ ధూమ్ ధామ్ ఏర్పాటులో ఉద్యమ పోరాటాలు ధూమ్ ధాం తెలంగాణ సభలలో ఉద్యమ పోరాటాలు చేసిన తెలంగాణ కళాకారులు పాల్గొన్నారు

# మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు పటేల్




**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూన్ 30**
ఉట్నూర్ మాజీ పార్లమెంట్ సభ్యులు దివంగత రాథోడ్ రమేష్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.రాథోడ్ రమేష్ గారు జెడ్పీటీసీ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ...ఎంపీ, ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్ పదవులను చేపట్టి, ఆదిలాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని పేర్కొన్నారు.పార్టీలకతీతంగా పనిచేసిన గొప్ప నాయకుడిని అన్నారు.నేడు సమాజం గొప్ప నేతను కోల్పోయిందన్నారు.ఆయన ఈ ప్రాంతానికి వారు అందించిన సేవలు మరవలేనివన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలలో విద్య వ్యాపారాన్ని అరికట్టాలి ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ డిఎస్ఓ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వాగ్మారే సంబాజి






**ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జూన్ 30**
ప్రైవేట్ పాఠశాలలో విద్యా వ్యాపారమైందని ఈ అక్రమ విద్య దోపిడిని ప్రభుత్వం అరికట్టాలని ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ డిఎస్ఓ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వాగ్మారే సంబాజి ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లితండ్రులపై భారీ భారంగా మారిన నేటి పిల్లల చదువులు ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగామలుచుకొని విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటినుండి పుస్తకాలు యూనిఫామ్ బ్యాగులు అవసరమైన వస్తువులను పాఠశాల యజమాన్యాలుతమవద్దనే తల్లిదండ్రులపైఒత్తిడితీసుకు వస్తున్నారని మార్కెట్ ధర కన్నారెట్టింపు ధరలకు సామాగ్రివిక్రయిస్తూ తల్లిదండ్రులనునేరుగా దోచుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై విద్యాశాఖ అధికారులు సరైన పర్యవేక్షణ లేకపోవడంవల్ల ఈ దుస్థితి మరింత ఏర్పడిందని ఈ విషయంలో విద్యాశాఖ అధికారులు పాఠశాలలను సందర్శించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# శ్రీ మద్ది దివాకరరెడ్డి, జన్మదిన వేడుకలు..





**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సీనియర్ రొటేరియన్ శ్రీ మద్ది దివాకరరెడ్డి, అధినేత డా.పద్మజ సంతాన సాఫల్య కేంద్రం, హబ్సిగూడ, హైదరాబాద్, భువనగిరి గారికి జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతున్న రోటరీ క్లబ్ భువనగిరి మరియు రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు వరుసగా కరిపే నరసింగరావు, ఎండి అనిఫ్ మేమన్ శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి మాజీ అధ్యక్షులు, పకీరు కొండల్ రెడ్డి మాజీ అధ్యక్షులు, కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి కార్యదర్శి, ఎన్నిక కార్యదర్శి సిద్ధిరాములు, కోశాధికారి గుమ్ముల మల్లేశం, క్లబ్ డైరెక్టర్స్ ర్యాకల శ్రీనివాస్, బద్దం శ్రీనివాస్ రెడ్డి తదితరులు. పాల్గొన్నారు.

# మహా న్యూస్ ఛానెల్ ప్రధాన ప్రధాన కార్యాలయం దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం

## : ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా

**జనసముద్రంన్యూస్, జూన్ 30, మాచర్ల**
మహా న్యూస్ ఛానెల్ ప్రధాన కార్యాలయంపై చోటు చేసుకున్న దాడి గర్హనీయం. మీడియాలో ప్రసారమయ్యే, ప్రచురితమయ్యే వార్తలు, కథనాలపై అభ్యంతరాలు ఉంటే తెలియచేసే విధానం ఒకటి ఉంటుంది. ఇందుకు భిన్నంగా దాడులకు పాల్పడటం సమంజసం కాదు. మహా న్యూస్ ఛానెల్ పై జరిగిన దాడిని ప్రజాస్వామ్యవాదులు తప్పనిసరిగా ఖండించాలి. ఈ దాడికి కారకులైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఏపిఐజేఏ రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా డిమాండ్ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందిపై హత్యాయత్నానికి పాల్పడ్డ బిఆర్ఎస్ పార్టీ తీరును ఆంధ్రప్రదేశ్ ఇండిపెండెంట్



జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం.రాజా తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు మేరకు తన విధుల్ని నిర్వహిస్తున్న మీడియాపై ఇలాంటి దాడులు చేయటం అప్రజాస్వామికం. తీవ్ర అభ్యంతరకరం వార్తలు కథనాలపై అభ్యంతరాలు ఉంటే రాతపూర్వక ఖండించవచ్చు, ప్రసారం చేయమని ఒత్తిడి తేవచ్చు, లేదా తమ పరువుకు భంగం కలిగిస్తుందని భావిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు. కానీ మరీ ఈవిధంగా భౌతిక దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదని, మీడియా స్వేచ్ఛ ను స్వాతంత్రాన్ని నీరుగార్చలేరని నాయకులు తెలుసుకోవాలి. మహాన్యూస్ సంస్థకు, సిబ్బందికి, మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష్ణకు యూనియన్ తరపున సంఘీభావం ప్రకటిస్తున్నామని ఏపీఐజేఏ రాష్ట్ర అధ్యక్షులు య.రాజా పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి గారూ! తోతాపురి మామిడి రైతుల గోడు పట్టించుకోండి

● తోతాపురి(బెంగళూరు) మామిడి కాయలు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ 12 లు ఉత్తుత్తి మాట కాకుండా మామిడి తోటలోనే కొనుగోలు చేయాలి ● ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేసిన నిర్ణయం అమలు చేయకపోతే రైతుల నమ్మకాన్ని శాశ్వతంగా కోల్పోవడమే ● మద్దతు ధరకు కొనుగోలు చేయలేని పక్షాన రూ 12 లు నష్టపరిహారాన్ని చెల్లించాలి ● మామిడి పల్ప్ ఫ్యాక్టరీల సిండికేట్ దుష్ట చర్యలకు ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలి ● మామిడి కాయల మండిల సిండికేట్ కు విరుగుడుగా రాయచోటి మార్కెట్ యార్డులో వేలంపాట ద్వారా అమ్మకాలు, కొనుగోలు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలి ● రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి

**రాయచోటి జనసముద్రం జూన్ 30**
మామిడి రైతుల కష్టాలు , నష్టాలు గుర్తించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తోతాపురి(బెంగళూరు) మామిడి కాయలు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ 12 లు ఉత్తుత్తి మాట కాకుండా ముఖ్యమంత్రి గారూ! తోతాపురి మామిడి రైతుల గోడు పట్టించుకోని మామిడికాయలు తోటలోనే కొనుగోలు చేయాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఆదివారం ఒక పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేసిన నిర్ణయం అమలు చేయకపోతే రైతుల నమ్మకాన్ని శాశ్వతంగా కోల్పోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయలేని పక్షాన, కనీసం రైతు భరోసా కేంద్రాల ద్వారా మామిడి కాయలు దిగుబడి, విస్తీర్ణం ఆధారంగా కిలో రూ 12 లు చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని మామిడి పల్ప్ ఫ్యాక్టరీల సిండికేట్ దుష్ట చర్యలకు ప్రభుత్వం



అడ్డుకట్ట వేయడానికి చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాయచోటి ప్రాంతంలోని చట్టవిరుద్ధంగా నడుపుతున్న మామిడి కాయల మండిల సిండికేట్ కు విరుగుడుగా రాయచోటి మార్కెట్ యార్డులో వేలంపాట ద్వారా అమ్మకాలు, కొనుగోలు జరిగేటట్లు సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో విస్తృతంగా సాగు అయ్యే తోతాపురి మామిడి ధరలు భారీగా క్షీణించడంతో రైతులు నష్టపోతున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మామిడి మద్దతు ధర కిలోకు రూ.12 ఉన్నప్పటికీ రైతులు కిలో కేవలం రూపాయి నుంచి నాలుగు రూపాయలకు చిత్తూరు జిల్లాలో అమ్ముకునే పరిస్థితి వచ్చిందని, అన్నమయ్య జిల్లాలో ఆ రేటుకు కూడా కోనే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది పంట పెట్టుబడులు కూడా దక్కని దుస్థితి అని వివరించారు. మామిడి కోత కూలీల కోసం చేసిన ఖర్చులు కూడా అందకుండా పోవడంతో చెట్లపైనే మామిడిని వదిలేసే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మామిడి ధర పతనంతో ఉత్పన్నమైన పలు కారణాల వలన చిత్తూరు–తిరుపతి ప్రాంతంలో ఉన్న 52 మామిడి ప్రాసెసింగ్ యూనిట్లలో 28 యూనిట్లు మూత పడినట్లు తెలుస్తోందని ఆయన వివరించారు.ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి మామిడి కాయాలన్నీ రాలి పోకముందే ఈ ప్రాంతంలో పర్యటించి వాస్తవాలు గ్రహించి తోతాపురి రైతులను ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# లక్కిరెడ్డిపల్లి మండలంలో రైతులు, ప్రజలతో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి





**లక్కిడిపల్లె జనసముద్రం న్యూస్ జూన్ 30**
ఆదివారం లక్కిరెడ్డిపల్లె మండలం మండలం డి రామాపురం గొల్లపల్లెలో ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య తదితర నాయకులతో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా ప్రజలు, రైతులు శ్రీకాంత్ రెడ్డి ని కలిసారు.అదును పోతున్నా ,వర్షాలు కురవలేదంటూ రైతులు ఆయన ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వంలో రైతు భరోసా పెట్టుబడి నిధులు అందక రైతులము చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, పాల రేట్లు లీటరుకు రూ 10 తగ్గిందని, ఏ ప్రభుత్వ పథకమూ అందకపోవడం వల్ల చేతి ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుచున్నామంటూ శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.జగన్ హయాంలో ఏటా తమకు రైతు భరోసా ద్వారా డబ్బులు అందేవని, పంటలు నష్టపోతే ఇన్ పుట్ సబ్సిడీ,పంటల బీమా అందేదని, పంటల బీమా కు జగన్ ప్రభుత్వమే ప్రీమియం చెల్లించేదని , ఇప్పుడు తమ నుంచే ప్రీమియాన్ని కట్టించుకుంటున్నారంటూ రైతులు శ్రీకాంత్ రెడ్డి కి వివరించారు. వైయస్సార్సీపి నాయకులను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి దప్పేపల్లి గ్రామం డి రామపురం గొల్లపల్లి కి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు బాలే కదిరప్ప అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన బాలే ఓబులేసును కూడా ఆయన పరామర్శించారు.అలాగే కోనంపేట గ్రామం కొండావాం డ్లపల్లెకి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కొండా బలరామిరెడ్డి, లెక్చరర్ కొండా నాగముణి రెడ్డి మాతృ మూర్తిని శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.మాజీ సర్పంచ్ కొండా ప్రసాద్ రెడ్డి, సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు సిద్ధారెడ్డి, రమేష్, ధర్మారెడ్డి, ప్రసాద్ రెడ్డి, పెద్ద ఓబులేసు, చిన్న ఓబులేసు, ముమ్మన్న బోయిన ఓబులేసు, బాలే ఓబులేసు, చాన్ బాషా, నాగేంద్ర బాబు, సూర్యనారాయణ రెడ్డి,చాన్ బాషా,వరుణ్ ,జాకీర్, సభాపతి నాయుడు ,నాగశేష రెడ్డి, తస్వీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ సెల్ అధ్యక్షులు, వెల్దుర్తి ఎస్ఐ సంతకాలతో సైకిల్ రైడ్ కు బయలుదేరిన సత్తెనపల్లి వాసి



**జనసముద్రంన్యూస్, జూన్ 30, వెల్దుర్తి మండలం**
పల్నాడు జిల్లా సత్తెనపల్లి నుండి సైకిల్ రైడ్ చేసుకుంటూ భారతదేశం మొత్తం తిరిగి రావాలని బయలుదేరిన సత్తెనపల్లి వాసి మాచర్ల నియోజకవర్గంలోని వెల్దుర్తి కి రావటం జరిగింది. వెల్దుర్తి ఎస్ ఐ సమందర్ వలి మరియు వెల్దుర్తి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ సంతకాలను తనతో పాటు తీసుకెళ్తున్న అనుమతి పేపర్ పై చేయించుకొని బయలుదేరాడు. ఈ సందర్భంగా పలువురు అతన్ని అభినందించారు.

# తుమ్మల చెరువు వద్ద విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో ఆదివారం తెల్లవారుజామున చోరీకీ యత్నం



**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి. జూన్ 30.**
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో కొందరు దుండగులు భారీ దొంగతనానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో అప్రమత్తమైన రైల్వే పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. దొంగతనాలకు పాల్పడిన వారు బీహార్, మహారాష్ట్రకు చెందిన గ్యాంగ్‌లుగా గుర్తించారు. వివరాల ప్రకారం.. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల మండలం తుమ్మల చెరువు వద్ద విశాఖ ఎక్స్‌ప్రెస్‌లో ఆదివారం తెల్లవారుజామున చోరీ యత్నం జరిగింది. ఈ క్రమంలో రైల్వే పోలీసులు.. గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. దీంతో, దొంగల ముఠా పారిపోయింది. అయితే, పిడుగురాళ్ల సమీపంలో వరుసగా రైళ్లలో బీహార్, మహారాష్ట్ర గ్యాంగ్‌లు దొంగతనానికి పాల్పడుతున్నాయి. ఈ ముఠాలో ఏడుగురు సభ్యులున్నట్లు రైల్వే పోలీసులు అనుమానిస్తున్నారు. ఇక, వారం రోజుల వ్యవధిల ఇప్పటికే రైళ్లలో రెండు సార్లు దొంగతనం జరిగింది. తాజాగా మూడోసారి ఆదివారం తెల్లవారుజామున దొంగతనానికి పాల్పడటంతో గాలిలోకి కాల్పులు జరిపినట్టు రైల్వే పోలీసులు చెప్పుకొచ్చారు.

# వెంకట మల్లప్ప నాయుడు మృతికి నివాళులు అర్పించిన శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం జనసముద్రం న్యూస్ జూన్ 30**
రామాపురం మండలం రాచపల్లె గ్రామం నాయునివారిపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి నాయకుడు అమృతనాయుడు తండ్రి వెంకట మల్లప్ప నాయుడు అనారోగ్యంతో మృతి చెందారు.వెంకట మల్లప్ప నాయుడి భౌతిక కాయాన్ని ఆదివారం స్థానిక నాయకులతో కలిసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. అతని మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# మహా న్యూస్ కార్యాలయం బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల దాడిని తీవ్రంగా ఖండించిన అన్నమయ్య జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా...



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూన్ 30**
తెలంగాణలో మహా న్యూస్ పై టిఆర్ఎస్ కార్యకర్తల దాడికి నిరసనగా అన్నమయ్య జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహం వద్ద వినతి పత్రాన్ని సమర్పించడం జరిగినది మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వాలకు,ప్రజలకు మధ్య వారధులుగా పిలవబడే మీడియా సంస్థలపై దాడి హేమమైన చర్య అని ఫోర్త్ ఎస్టేట్ గా పిలువబడే మీడియా సంస్థలపై, మీడియా ప్రతినిధులపై దాడి చేస్తే, సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి అని మహా న్యూస్ కార్యాలయాలపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. కోరారు

# హర్యానా రాష్ట్రంలో జరిగే 2 రోజుల జాతీయ స్థాయి సమావేశం లో పాల్గొనేందుకు మదార్ సాహెబ్ కు ఆహ్వానం



Panchayats to attend the two day National Level Conference on "The role of Urban Local Bodies in strengthening constitutional democracy and nation building" on 3-4 July, 2025 at Gurugram, Haryana – Orders - issued.

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (G) DEPARTMENT

G.O.RT.No. 642 Dated: 29-06-2025

Read the Following:-

1. D.O Letter dated 11.06.2025 of Sri Utpal Kumar Singh, Secretary – General Lok Sabha addressed to Shri K Vijayanda, Chief Secretary, Government of Andhra Pradesh.
2. From C&DMA, AP, e-file No.2879574.

ORDER :

In the reference 1st read above, the Secretary General, Lok Sabha has informed that, the Parliament of India will organize a two-day National Level Conference in collaboration with the Haryana Legislative Assembly for Chairpersons of Urban Local Bodies (ULBs) from States and Union Territories in India on the theme "The role of Urban Local Bodies in strengthening constitutional democracy and nation building" on 3-4 July, 2025 in Gurugram, Haryana and has requested to nominate 25 representatives from the State of Andhra Pradesh from among Mayors / Deputy Mayors / Chairpersons / Deputy Chairpersons of Municipal Corporations, Municipal Councils, Municipalities and Nagar Panchayats to participate in the National Level Conference and to share their views and opinions about the role and significance of urban local bodies in our constitutional scheme and the way forward in the light of modern day challenges. Further, it is also requested to nominate a Nodal Officer from the State to coordinate with the Lok Sabha Secretariat.

2. Government, after careful consideration of the matter hereby nominate the following Mayors/ Deputy Mayors/ Chairpersons/ Vice-Chairpersons from the ULBs in the state to attend the two-day National Level Conference on the theme "The role of Urban Local Bodies in strengthening constitutional democracy and nation building" on 3-4 July, 2025 in Gurugram, Haryana.

| Sl.No. | Name of the ULB | Name of the Public Representative(Mayor/Deputy Mayor/Chairperson/Vice-Chairperson) | Designation of the Public Representative |
|---|---|---|---|
| 1 | GVMC | Sri P Srinivasa Rao, (BC) | Mayor |
| 2 | ELURU MUNICIPAL CORPORATION | Smt Shaik Noorjahan (Women-G) | Mayor |
| 3 | GUNTUR MUNICIPAL CORPORATION | Sri Kovelamudi Ravindra (OC) | Mayor |
| 4 | GUNTUR MUNICIPAL CORPORATION | Shaik Sajeela (Women-G) | Deputy Mayor |
| 5 | ONGOLE MUNICIPAL CORPORATION | Gangada Sujatha (SC-G) | Mayor |
| 6 | CHITTOOR MUNICIPAL CORPORATION | Kum. S.Amudha (SC-W) | Mayor |
| 7 | TIRUPATI MUNICIPAL CORPORATION | Sri R C Munikrishna (OC) | Deputy Mayor |
| 8 | BOBBILI MUNICIPALITY | Sri Rambarki Sarath Babu (BC-G) | Chairperson |
| 9 | NANDIGAMA MUNICIPALITY | Smt.Mandava Krishna Kumari (OC) | Chairperson |
| 10 | TIRUVURU NAGAR PANCHAYAT | Smt.Kolikapogu Nirmala (SC-W) | Chairperson |
| 11 | CHILAKALURIPET MUNICIPALITY | Shaik Rafani (OC) | Chairperson |
| 12 | MACHERLA MUNICIPALITY | Sri Shaik Madhar Saheb (BC-G) | Chairperson |
| 13 | DARSI MUNICIPALITY | Narapusetty Pichaiah (OC) | Chairperson |
| 14 | HINDUPUR MUNICIPALITY | Sri D.E.Ramesh Kumar (OC) | Chairperson |
| 15 | NIDADAVOLE MUNICIPALITY | Bhupathi Adhinarayana (OC) | Chairperson |
| 16 | KONDAPALLI MUNICIPALITY | Sri Chennuboina Chittibabu (OC) | Chairperson |
| 17 | JAGGAIAHPET MUNICIPALITY | Rangapuram Raghavendra (BC-G) | Chairperson |
| 18 | VINUKONDA MUNICIPALITY | Shaik Dasthagiri (BC-G) | Chairperson |
| 19 | SAMALKOTA MUNICIPALITY | Smt.G.Aruna (Women-G) | Chairperson |
| 20 | YELAMANCHILI MUNICIPALITY | Smt.Pilla Rama Kumari (BC-G) | Chairperson |
| 21 | YELESWARAM NAGAR PANCHAYAT | Smt Masarapu Bujji (SC) | Vice-Chairperson |



**జనసముద్రంన్యూస్, జూన్ 30, మాచర్ల**
హర్యానా రాష్ట్రంలో మున్సిపల్ చైర్పర్సన్ ల కోసం 2 రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి సమావేశంలో పాల్గొనేందుకు మన ఏపీ రాష్ట్రం నుంచి పల్నాడు జిల్లా మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ మదార్ సాహెబ్ ని ఆహ్వానించటం జరిగింది.



# సంతాన గోపాల జగన్నాథ స్వామి వారి వరాహావతారము.

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 30 ద్వారకాతిరుమల మండలం ప్రతినిధి**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దత్తత దేవాలయం లక్ష్మీపురం గ్రామంలో కొలువైన శ్రీ వెంకటేశ్వర మరియు గోపాల జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవం దశావతారాలు భాగంలో ఆదివారం నాడు మూడవరోజు వరాహ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు

# కొట్టె శేఖర్ ని పరామర్శించిన రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, సుగవాసి ప్రసాద్ బాబు



**రాయచోటి జనసముద్రంన్యూస్ జూన్ 30**
రాయచోటి పట్టణం మాసాపేట తెలుగుదేశం నాయకులు కొట్టె శేఖర్ కి కాలు విరిగి చికిత్స పొంది ఇంటిదగ్గర వున్న విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు వెళ్లి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుని పరామర్శించారు.

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో సత్కరించారు. అదనపు కలెక్టర్ బిఎస్ లత.

( జనసముద్రం న్యూస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి )

జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలతో జగిత్యాల అదనపు కలెక్టర్ . బి ఎస్ . లత. నివాళ్లు అర్పించారు. దేశానికి అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వారని దయచేసి కొందరి వారీగా ఆలోచన చేయద్దని కోరారు. భారత రాజ్యాంగం విలువ మనం సమాజంలోని చాలా మందికి తెలియకపోవుట బాధాకరం అని అన్నారు. తప్పుడు కేసులు, అన్యాయానికి గురైనపుడు న్యాయం కోసం న్యాయస్థానానికి వెళ్లుతారు. ఆ హక్కు కల్పించిందే రాజ్యాంగం అని అన్నారు. భారత సమాజంలో ఎక్కువ సంఖ్యలో ఎస్సీ. ఎస్టీ , బిసి జనాభా ఉందని ఆనాటి పరిస్థితుల్లో వివక్ష, అవకాశాలు లేకపోవుట మూలనే అంబేద్కర్





రిజర్వేషన్ అనే రక్షణను రాజ్యాంగంలో ఏర్పాటు చేసారని గుర్తు చేశారు. మొదటగా బీసీ రిజర్వేషన్స్ కల్పించాలని వారు కోరారు. చరిత్ర తెలియకుండా అంబేద్కర్ ఆలోచనలను అర్థం చేసుకోకుండా ఒక జాతికి పరిమితం చేయద్దని కోరారు. దేశం లో అందరు కుల మతాలకు అతీతంగా కలిసి సోదరా భావంతో కలల కన్నారని అది సాధిస్తే భారతదేశం ప్రపంచంలో ఇప్పుడు ఉన్న స్థాయి నుంచి అత్యున్నత స్థాయి చేరుకుంటుందని అభిప్రాయపడ్డరు. యువత వారి ఆదర్శలను చరిత్రను తెలుసుకొని మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మనం ఇక్కడ మాట్లాడుకుంటున్నాం అంటే భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని తెలిపారు. సందర్భంగా బిఎస్ బి.ఎస్ లత స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పదోన్నతి పొందిన తరుణంలో పుష్పగుచ్ఛం తో కార్యక్రమ నిర్వాహకులు నల్ల శ్యామ్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమలో మద్దెల నారాయణ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు నకుమాళ్ళ లక్ష్మీనారాయణ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం ఉపాధ్యక్షులు చిత్తారి ప్రభాకర్ మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు నక్క విజయ్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి గిద్దే శంకరయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మాల మహానాడు ఆఫ్ ఇండియా అనంతుల కాంతారావు తెలంగాణ శక్తి ఎడిటర్ తక్కల్ల దేవయ్య మట్టి పూలు ఎడిటర్ దాసరి లచ్చయ్య మాజీ సర్పంచ్ పల్లె రమేష్ ఉపాధ్యక్షులు తెలంగాణ మాల మహానాడు ఆఫ్ ఇండియా పల్లె రవి దసండ్ల కమలాకర్ కండ్లే లక్ష్మణ్ బత్తుల ప్రదీప్ ముద్దామల్ల గంగాధర్ సుంకరిపెల్లి అశోక్ పోసగంటి రాజయ్య తూము వెంకటేష్ బొల్లం ప్రభాకర్ ఆకోజు శ్రీధర్ దాసరి ప్రదీప్ నల్ల సురేష్ డి జె లక్ష్మీ నారాయణ బొంకంటి రవి సమల్ల నరేష్ జవ్వాజి శంకరయ్య చెనల్ల సుమన్ మరియు తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల జిల్లా కోరుట్ల లో బలమైన శక్తిగా అవతరించిన ఎంఐఎం.

( జనసముద్రం న్యూస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి )

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పై ఆకుపచ్చ జెండా ఎగరాలి కోరుట్ల ఎంఐఎంలో చేరిన 250మంది యువకులు..సీనియర్ సిటీజన్స్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్.రాబోయే స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీని జగిత్యాల జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గంలో నిర్మాణ పరంగా, సంస్థాగతంగా కలిసికట్టుగా ఉండి రెట్టింపుగా బలోపేతం చేస్తే, కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్ పై ఆకుపచ్చ జెండా ఎగరడం ఖాయమని ఉమ్మడి ఎంఐఎం పార్టీ జిల్లా ఇన్చార్జ్, కరీంనగర్ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఆదివారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలో ఎంఐఎంలో చేరికల కార్యక్రమానికి హాజరైన గులాం అహ్మద్ హుస్సేన్, ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఓఫంక్షన్ హాల్ లో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ ఆధ్వర్యంలో యువకులు, సీనియర్ సిటిజన్స్, ప్రజలు స్వచ్ఛందంగా ఎంఐఎం పార్టీలో చేరారు. వారందరికీ ఎంఐఎం పార్టీ గులాం అహ్మద్



హుస్సేన్ పార్టీలో చేరిన యువకులకు, పెద్దలకు ఎంఐఎం కండువా వేసి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా గులాం అహ్మద్ మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేయాలని కోరారు. స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం, ఏరాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకోకుండా, ఎక్కువ స్థానాల్లో పోటీ చేయబోతుందని, కోరుట్లలో కనీసం 15స్థానాల్లో గెలిచి తాము సత్తా చాటుతామని సూత్రప్రాయంగా చెప్పారు. గడచిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు, ఓటములను నిర్ణయించే శక్తిగా ఎదిగిన ఎంఐఎం పార్టీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు పనిచేస్తామన్నారు. ఎంఐఎంలో చేరిన వారు టికెట్ ఆశించి రావద్దని పార్టీని బలోపేతం చేయడంతో పాటు పేద ప్రజల సేవే లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కృషి చేయాలని, పార్టీలో చేరినటువంటి నాయకులకు హితబోధ చేశారు. ఉమ్మడి జిల్లాలో మెట్ పల్లి, రామగుండం, పెద్దపల్లి, జగిత్యాల, గోదావరి ఖని, సిరిసిల్ల, హుజురాబాద్, కరీంనగర్ మున్సిపల్ కౌన్సిల్ ల పరిధిలో తమ అధినేత ఆదేశాల మేరకు విస్తృతంగా ఎంఐఎంలో చేరికలు ఉంటాయన్నారు. ఎంఐఎం ముస్లింల పార్టీ కాదని, దళిత, అణగారిన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడే పార్టీ అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని సామాజిక న్యాయమే లక్ష్యంగా రాబోయే ఎన్నికల్లో ప్రజల్లోకి వెళతామన్నారు. పార్లమెంట్ వేదికగా బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ దళిత, పీడితుల పక్షాన పోరాడే నాయకుడన్నారు. సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ కు, కోరుట్ల ఎంఐఎం పట్టణ కమిటీ నాయకులు ఆత్మీయంగా సన్మానించారు. కార్యక్రమంలో.కోరుట్ల ఎంఐఎం అధ్యక్షుడు అబ్దుల్ రఫీ, మాజీ కౌన్సిలర్ రేష్మ ఫర్హీన్, కార్యదర్శి వాజిద్,జాయింట్ సెక్రటరీ, ఖలీం,సురేష్,రహీమ్, హాఫీజ్ ఖురేషీ , మెట్ పల్లి అధ్యక్షుడు సదర్ అఖీల్ మెట్ పల్లి, ఇమ్రాన్ పెద్దపల్లి, రజియుద్దీన్ జగిత్యాల,పార్టీలో చేరినవారు ఎస్ఎంసి మాజీ చైర్మన్లు చాంద్ పాషా, నాజీరా నిషాత్, మౌలాన సులేమాన్ ఖాస్మి తో పాటు 250మంది చేరారు. పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పేదప్రజలకు అండగా ఎర్రజెండా పోరాటం

జనసముద్రం న్యూస్ జూన్ 29: డిండి :-

పేదరికం ఉన్నంతకాలం ప్రజలకు అండగా సిపిఐ నిలుస్తుందని,సిపిఐ మండల మహాసభలో ఎమ్మెల్సీ,సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు.ప్రజా ఉద్యమాలే ఊపిరిగా, పోరాటాలే ప్రాణంగా ప్రజలకు అండగా నిలబడి పోరాడుతున్న సిపిఐ రాబోయే రోజుల్లో ఆర్థిక అసమానతలు లేని సమాజ స్థాపనకై ఎర్రజెండ పట్టుకొని పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్సీ నెల్లికట్టు సత్యం సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు.నల్లగొండ జిల్లా(గుండ్లపల్లి) డిండి మండల కేంద్రంలోని ఈ జె గార్డెన్లో సిపిఐ మండల 15వ మహాసభను ఆదివారం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన సిపిఐ జెండాను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి ఎగురవేశారు.మహాసభలో ఎమ్మెల్సీ,సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలతో ప్రజా సమస్యలను విస్మరించి, పెట్టుబడిదారుల కొమ్ముకాస్తుందని ఆరోపించారు.నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే వాటిని అదుపు చేయకుండా పేదవారి నడ్డి విరిచే విధంగా సిలిండర్ ధర పెంచడం అన్యాయం అని అన్నారు.పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఎరువులు, విత్తనాలు సబ్సిడీ మీద ఇవ్వాలని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.





దేవరకొండ నియోజకవర్గం లోని పెండింగ్ ప్రాజెక్టు లు పూర్తిచేసి నియోజకవర్గాన్ని సాగునీరు అందించాలని కోరారు. నకిలీ విత్తనాలు అరికట్టే నాణ్యమైన విత్తనాలు అందించాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించడం కృషి చేయాలని పిలుపునిచ్చారు .సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐ కాంగ్రెస్ పొత్తును మిత్ర ధర్మంగా,ప్రభుత్వ పథకాల్లో సిపిఐ కార్యకర్తలకు అవకాశం కల్పించాలని అన్నారు.స్థానిక సంస్థల్లో పొత్తులో భాగంగా అవగాహన మేరకు ప్రాతినిధ్యం ఉన్న గ్రామాల్లో పోటీ చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇళ్లలో పేదలకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన అన్నారు. ప్రజాపాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వ అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనుద్దీన్,సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూమ్ బుచ్చిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి శ్రీ రామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శిలు తిప్పర్తి విజయేందర్ రెడ్డి, శైలేష్, కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి రవీంద్ర శర్మ, నూనె వెంకటేశ్వర్లు, హనుమాన్ల కేశవులు, శ్రీనయ్య, ఎలిమినేటి హుస్సేన్, లచ్చయ్య ,మహిళా సమైక్య డివిజన్ ప్రధాన కార్యదర్శి బొల్లె మంజుల, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నల్లమల్ల ఆంజనేయులు, జిల్లా సహాయ కార్యదర్శి యనమల్ల నవీన్, డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్, శాఖ కార్యదర్శిలు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 37

## అస్సాద్, ఉమెరాల చిన్నారులు ఘనంగా ఉయ్యాల కార్యక్రమం



● పాల్గొన్న హరితమ్మ, టిడిపి యువ నేతలు నిశ్చల్ నాగిరెడ్డి, మౌర్య రెడ్డి.



చిన్నమండెం, జనసముద్రం న్యూస్ జూన్ 30: మండలంలోని చాకిబండ గ్రామానికి చెందిన అస్సాద్, ఉమెరాల కుమార్తెలు ఉయ్యాల కార్యక్రమం పి సి ఆర్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ హాజరై చిన్నారులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేతలు నిశ్చల్ నాగిరెడ్డి, మౌర్య రెడ్డి పాల్గొన్నారు.

## మహా న్యూస్ ఛానల్ పై దాడి శోచనీయం

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 30 :

హైదరాబాద్ లో శనివారంనాడు జరిగిన ప్రముఖ మీడియా ఛానల్ అయినా మహా న్యూస్ ప్రధాన కార్యాలయం పై దుండగులు దాడి చేయడం ప్రజస్వామ్యం లో ఇలాంటి దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలని మండల టి.డిపి. సీనియర్ నాయకుడు ఎస్. గఫార్ రహిమాన్, యం. పెద్ద సుబ్బయ్య, బి. గోవిందు, యం వెంకటయ్య కరీముల్లా తెలిపారు. బెదిరింపులు, దాడులతో మీడియాను కట్టడి చేయాలనే ఆలోచన మంచిది కాదన్నారు. ప్రజల గొంతుకుని వినిపించే మీడియా సంస్థలపై దాడి అంటే ప్రజాస్వామ్యం పై దాడి చేయడమే అని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటులేదని, ప్రజలు, సమాజం దీన్ని సమర్థించవని వారు తెలిపారు. అలాగే జర్నలిస్టులకు సంఘీభావం తెలియజేసినారు.

## వాల్మీకి సంఘం ఆర్థిక సాయం



జనసముద్రం న్యూస్ జూన్ 29: డిండి :-

నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండలంలోని తవక్లాపూర్ గ్రామానికి చెందిన మీనుగా సంజీవ ఇటీవల మృతి చెందారు.గ్రామంలోని వాల్మీకి బోయ సంఘం కమిటీ సభ్యులు ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి,సంజీవ కుటుంబానికి 9,500 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, వెంకట్ రాములు, సురేష్, శ్రీను, లక్ష్మయ్య, మీనుగ ఆంజనేయులు, కృష్ణయ్య, బి. ఆంజనేయులు తదితర వాల్మీకి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## తహశీల్ చౌరస్తా వద్ద రెండు వాహనాలు ఢీ.

( జనసముద్రం న్యూస్ ఉమ్మడి కరీంనగర్ ప్రతినిధి )



జగిత్యాల తహశీల్ చౌరస్తా వద్ద ఆదివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పాల వ్యాన్, స్విఫ్ట్ డిజైర్ కార్లు పరస్పరం ఢీకొన్న ఘటనలో ఓ వాహన డ్రైవర్కు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వ్యక్తిని స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

● కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీను నాయక్



వెల్దండ,జూన్,30(జనసముద్రం న్యూస్)

మండల పరిధిలో దుబ్బ తండ గ్రామానికి చెందిన మౌనిక అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందారు,ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శ్రీను నాయక్ ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణ దృష్టికి తీసుకెళ్లారు,స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 26000 వేల రూపాయల చెక్కును ఆదివారం శ్రీను నాయక్ కుటుంబ సభ్యులకూ అందజేశారు ఈ కార్యక్రమంలో గుర్రం కేశవులు,బాబా, శ్రీను,తదితరులు పాల్గొన్నారు

## స్వర్గీయ మునీర్ మెమోరియల్ వైద్య శిబిరానికి అనూహ్య స్పందన





జనసముద్రం రామకృష్ణాపూర్,జూన్ 29

సీనియర్ జర్నలిస్ట్ మునీర్ మెమోరియల్ ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం రామకృష్ణాపూర్ సి ఓ ఏ క్లబ్బులో నిర్వహించారు,మాజీ కౌన్సిలర్ పుల్లూరు సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరం లో కరీంనగర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మంచిర్యాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పాల్గొన్నారు. ముందుగా మునీర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. సుమారుగా 1050 మంది ప్రజలు వైద్య సదుపాయాన్ని అందుకున్నారు,ఈ సందర్భంగా పుల్లూరి సుధాకర్, కమిషనర్ గాదె రాజు,ఎస్ఐ రాజశేఖర్,మాట్లాడుతూ మునీర్ పేరు చిరస్థాయిగా ఉండాలని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని అన్నారు.అతను ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు,ఎస్సై రాజశేఖర్, అతిథులుగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, సీనియర్ అడ్వకేట్ సందాని,గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ , మెడిలైఫ్ హాస్పిటల్ డాక్టర్ కుమార్ స్వామి,బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు అబ్బాస్,మాజీ ఎంపిటిసిలు పుల్లూరు కళ్యాణ్, గోపు రాజం,మాజీ కౌన్సిలర్ పర్వత విజయ,రెనే హాస్పిటల్ జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్,రామ్ రెడ్డి,రవి,క్యాతన్ పల్లి ప్రెస్ క్లబ్ విలేకరులు తదితరులు పాల్గొన్నారు.